ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. H/VJ 37

ఆంధ్రజ్యోతి

ఉదయం

★★★ Telephones : 74212

ఎడిటర్ . నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 14
సంచిక 210

విజయవాడ, ఫిబ్రవరి 2, 1974 శనివారం

4 పేజీలు
18 పైసలు

సంపూర్ణ ఆరోగ్యంపొందండి

నరముల బలహీనతకు, శుక్ల నష్టమునకు, శీఘ్ర స్కలనమునకు, ప్రత్యేక సుఖవ్యాధులకు చికిత్స చేయబడును.

పెండ్లిముందు-పెండ్లితర్వాతనంప్రదించండి

డా॥ రాయ్ సుప్త రోగముల నివారణ నిపుణులు.

శాంతినగరం-అలంకార్ టాకీస్ ఎదుట-విజయవాడ-3. ఫోన్ : 74658

సంప్రతించువేళలు : ఉ॥ 8 నుండి రాత్రి 9-30 వరకు
[ఆదివారం ఆస్పత్రి పనిచేయును]

ది ఆంధ్రప్రదేశ్ ఫెర్టిలైజరు డీలర్సు అసోసియేషన్

స్థాపించుటకు ది.10-2-74వ తేది ఉదయం 8 గంటలకు విజయవాడ, ఆడిటోరియంలో సమావేశము జరుగుచున్నది. ఎరువులవ్యాపారస్థులు అందరు రావలసినదిగా కోరుచున్నాము. రాదలచినవారు ముందుగా తెలుపగోరుచున్నాము.

కార్యదర్శి,
ది విజయవాడ ఫెర్టిలైజరు డీలర్సు అసోసియేషన్
జమ్ముమసీదు సందు
విజయవాడ-1.

మార్చి 15వ తేదీ వరకు సాగర్ ప్రాజెక్టు కాల్వలనుంచి నీటి సప్లయి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 1—

ఈ సంవత్సరం నాగార్జునసాగర్ కాలవలకు నీరు ఒకటి నుంచి ఏడవ బ్లాక్ వరకు, 11వ బ్లాక్‌కు దఫాల వారీగా మార్చి 15 వరకు సరఫరా చేస్తారని శాసనసభలో శ్రీ డి. కృష్ణారెడ్డి తెచ్చిన సావధాన తీర్మానానికి జవాబుగా మధ్య తరహా నీటి పారుదల శాఖ మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు చెప్పారు.

కొన్ని మరమ్మత్తులు చేయవలసివున్నందున 1974-75 సంవత్సరం రెండవసంటకు రైతులు నీరు వాడుకొనుట పరతు పై మాత్రమే ఈ అవకాశమిచ్చినట్టు ఆయన చెప్పారు.

భూముల అప్పగింతపై నిషేధం

నాగార్జునసాగర్ రెండవ దశ క్రింద వచ్చే భూముల అప్పగింతలపై ప్రభుత్వం నిషేధం విధించిందని ఆర్థిక మంత్రి శ్రీ ఎస్. పాపిరెడ్డి శ్రీ రజనీ తెచ్చిన సావధాన తీర్మానానికి జవాబుగా చెప్పారు. అయితే, భూములు లేని పేదవారికి ఒక సంవత్సరం పాటు ఎదురుపై భూములు ఇస్తున్నారని ఆయన చెప్పారు.

బుడ్డొలపై ఆంక్షలు: ఇబ్బందుల పరిశీలన

బుడ్డొలపై ఆంక్షలు విధించడం వల్ల ఏర్పడిన ఇబ్బందుల గురించి చర్చించడానికి ఫిబ్రవరి 14వ తేదీన ఇక్కడ బ్యాంకుల ప్రతినిధులతో, తత్సంబంధమైన అధికారులతో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్టు ఆర్థిక మంత్రి మరొక సావధాన తీర్మానానికి జవాబిస్తూ చెప్పారు.

ఈ తీర్మానాన్ని శ్రీ వి. పాలవెల్లి, శ్రీ కె. వి. ఎస్. పద్మనాభరాజు ప్రతిపాదించారు.

ఉక్కు దిమ్మల ఫ్యాక్టరీ

జమ్మంలో వున్న ఉక్కుదిమ్మల ఫ్యాక్టరీని నష్టంనుంచి కాపాడడానికి రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి సంస్థ నవభారత్ ఎంటర్ ప్రైజెస్ 1972 లో ఒక అంగీకారానికి వచ్చింది.

శ్రీ ఎన్. వెంకటరత్నం తెచ్చిన సావధాన తీర్మానానికి జవాబిస్తూ, ఈ విషయంలో సభ్యులు ఆలోచించినట్టు నవభారత్ ఎంటర్ ప్రైజెస్‌కు మేలుకలిగే ఎద్దతిలో ప్రభుత్వం వ్యవహరించిందన్న వాదనను మంత్రి శ్రీ పి. జనారెడ్డి ఖండించారు.

పరిశ్రమల అభివృద్ధి సంస్థలో కలిసి ఈ ఉక్కుడి ఫ్యాక్టరీని నిర్వహించడానికి ముందుకు వచ్చిన స్థానిక కంపెనీ నవభారత్ ఒక్కటేనని ఆయన అన్నారు.

జూదరులపై చర్యలు

"మట్కా, గేమ్ ఆడేవారిపై కఠిన చర్యలు గైకొనాలని పోలీసులకు ఆదేశించగలమని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు హామీ ఇచ్చారు.

శ్రీ సి. జనన్న సావధాన తీర్మానానికి జవాబిస్తూ, ఇట్టి జూదం రాష్ట్రంలో పెక్కు ప్రాంతాలలో వ్యాప్తిలో వున్నట్టు ఆయన అంగీకరించారు

సీయు ఉపాధి పథకాలద్వారా నిరుద్యోగులకు తోడ్పడడానికి ఉపాధిప్రోత్సాహక సంస్థను ఏర్పాటుచేయడానికి ఉద్దేశించిన ప్రతిపాదనను కేరళ ప్రభుత్వం కేంద్రానికి సమర్పించినట్టు ముఖ్యమంత్రి శ్రీ అచ్యుత మేనన్ తెలియజేశారు.

చక్కెర పరిశ్రమ జాతీయకరణ సమస్య

రాష్ట్ర అసెంబ్లీలో ఉపముఖ్యమంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 1— పరిస్థితులు అనుకూలిస్తే చక్కెర పరిశ్రమను జాతీయం చేసే సమస్యను రాష్ట్ర ప్రభుత్వం త్వరలో పరిశీలించగలదని ఉప ముఖ్యమంత్రి శ్రీ వి. వి. సుబ్బారెడ్డి నేడు అసెంబ్లీలో చెప్పారు.

రాష్ట్రంలో చెరకుదరపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ చెరకు ధరను నిర్ణయించడానికి తనకు అధికారులు ఇవ్వవలసిందిగా కేంద్రాన్ని అడిగినట్టు రాష్ట్రప్రభుత్వం తెలిపిస్తున్నదని ఆయన వివరించారు.

13 రాష్ట్రాలకు 68 కోట్ల ఋణం

గ్రామీణ విద్యుదీకరణ సహాయక సంస్థచే

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1— ఎదమూడు రాష్ట్రాలకు 1710 గ్రామాలకు విద్యుత్ సౌకర్యం చేయగల 22 కొత్త పథకాలకు గ్రామీణ విద్యుదీకరణ సహాయక సంస్థ 68 కోట్ల రూపాయల ఋణం మంజూరు చేసింది.

సంస్థ డైరెక్టర్ల 50 వ సమావేశం నిన్న ఇక్కడ జరిగిన సందర్భంలో ఈ నిర్ణయం జరిగింది.

సమితి ప్రత్యేక సమావేశం

కార్యదర్శి వాల్డీమ్ సన్నాహాలు

న్యూయార్క్, ఫిబ్రవరి 1—ప్రపంచ వ్యాప్తంగా వున్న ముడి వస్తువుల కొరతను గురించి పరిశీలించడానికి సమితి జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని అల్జీరియా చేసిన సూచనగురించి సమితి కార్యదర్శి కర్ట్ వాల్డీమ్ నేడు కొన్ని తర్కలు గైకొన్నారు.

అల్జీరియా సూచనకు సుముఖులేనా అని తెలుసుకొనడానికి సమితి కార్యదర్శి 135 సభ్య దేశాలకు సందేశం పంపడానికి సన్నాహాలు చేస్తున్నామని సమితి ప్రతినిధి తెలిపారు.

అన్ని ముడి వస్తువుల సమస్యను (వీటిని ఉత్పత్తిచేసే వర్ధమాన దేశాల సమస్యలను) పరిశీలించాలని అల్జీరియా ప్రతిపాదించింది.

పట్టణ ఆస్తుల అమ్మకాలకు మినహాయింపులు: అసెంబ్లీలో మంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 1— పట్టణ ఆస్తుల అమ్మకానికి ఉదారంగా మినహాయింపులు ఇచ్చినట్టు అసెంబ్లీలో ఆర్థిక మంత్రి శ్రీ జలగం వెంకట్రావు నేడు తెలియజేశారు మినహాయింపులు కోరుతూ 500 దరఖాస్తులు రాగా 400 కేసుల విషయంలో మంజూరు చేశామని ఆయన అన్నారు

భూమి రసీదుల విషయంలో కూడా ఇబ్బందులు తొలగించిన విషయాన్ని మంత్రి అంగీకరించారు.

పట్టణ ఆస్తుల అమ్మకాలపై ఉన్న ఆంక్షలు సడలించాలని నేను అసెంబ్లీలో పిటిషన్ కాంగ్రెస్ సభ్యులు శ్రీ రెడ్డి అయ్యపు రెడ్డి కోరారు. ఆ సడలింపులు ప్రజలకు మంచిచేస్తాయని, ఇప్పుడు అవి అమ్మకాలు పెరుగుతున్నాయని ఆయన అన్నారు.

సావధాన తీర్మానంపై శ్రీ రెడ్డి మాట్లాడుతూ "లోగడ చదరపు కిలోమీటర్ వాటా మీగిలింది" అని వ్యాఖ్యానించారు. రెండోసారి కలిగిన ఆస్తి ఇప్పుడు ఈ చట్టాన్ని చేసినప్పటి నుంచి ప్రజలు పడుతున్న ఇబ్బందులను అయన వివరించారు

మరొక సభ్యుడు శ్రీ పి. రామచంద్రారెడ్డి ప్రసంగిస్తూ పట్టణ ఆస్తుల అమ్మకాలపై ఆంక్షలు విధించిన అంశల కారణంగా, చివరికి కనీస స్థిరాస్తి నిర్మించడం కూడా కష్టమైపోయిందన్నారు శ్రీ రెడ్డి ఆర్. టి. సి. బస్సు సభ్యులు కూడా. హరిజన కాలనీ నిర్మాణానికికూడా ఈ చట్టంవల్ల ఇబ్బంది కలుగుతున్నదన్నారు

పట్టణ ప్రాంతాల ఆస్తుల అమ్మకాలకు సంబంధించి నిజమైన పరిస్థితి కారణాలు చూపించేవారికి చట్టం నుంచి మినహాయింపులు ఇవ్వాలని మరొక సభ్యుడు శ్రీ కె. వి. రమణ కోరారు.

చట్టం దూరంగా ప్రజలు. ముఖ్యంగా సామాన్య మానవుడు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గురించి కిర్తనం ప్రసంగించారు శ్రీ ఎన్. వెంకటరత్నం విషయం చట్టాన్ని చేసినప్పటి నుంచి ప్రజలు పడుతున్నారని అన్నారు.

న్యూఢిల్లీలో రిపబ్లిక్ దినోత్సవాల సందర్భంలో సైనిక విన్యాసాల దృశ్యం

హైద్రాబాద్ క్రీడాకారులకు తీవ్రగాయాలు

అసన్‌సోల్‌లో

అసన్‌సోల్, ఫిబ్రవరి 1— ఇక్కడ జరుగుతున్న జాతీయ కబడ్డీ పోటీలలో పాల్గొంటున్న హైదరాబాద్ జట్టులోని ఆరుగురు క్రీడాకారులు గాయపడ్డారు.

ఆదివారం ముగ్గురికి ప్రమాదకరమయిన గాయాలు తగిలినాయి.

క్రీడాకారులు నిన్న ఇక్కడ ఒక బస్సు టాపుపై ప్రయాణం చేస్తూ వుండగా రైల్వే ఓవర్‌బ్రిడ్జి తగలడంతో గాయపడ్డారు.

గాయపడిన వారివందరిని ప్రభుత్వ ఆసుపత్రికి హడావుడిగా తీసుకొని వెళ్ళారు.

ముగ్గురిని ఆసుపత్రిలో చేర్చుకొని మిగిలిన ముగ్గురిని చికిత్స అనంతరం పంపించి వేశారు.

గాయపడిన శ్రీ సిద్దికి ఆరోగ్యం విషమించి వున్నారని ఆసుపత్రి ప్రతినిధి తెలియజేశారు.

భూసంస్కరణల చట్టం సవరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 1—భూసంస్కరణల బిల్లును తక్షణం అమలు జరపాలని తమ ప్రభుత్వం అత్యుత్సాహంతోవున్నదని ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు శాసనసభలో పునరుద్ఘాటించారు

భూసంస్కరణల చట్టం సవరణల బిల్లుపై చర్చ అనంతరం కొందరు సభ్యులు సవరణలు విరమించు కొనవలసిందిగా కోరుతూ ముఖ్యమంత్రి ఈ విషయం చెప్పారు.

వ్యవసాయ భూముల గరిష్ఠ పరిమితి శాసనానికి మూడు సవరణలు చేసేందుకు ఉద్దేశించిన బిల్లును నేడు శాసనసభ ఆమోదించింది.

మూడు సవరణలు: 1. ప్రైవేటు వనరులకింద సేద్యమయ్యే భూమికి సాధారణ గరిష్ఠ కమతంకంటె 25 శాతం అధికంగా అనుమతించడానికి చట్టంలో అవకాశం వుంది రెండు ఎంటలు వందే ఇలాంటి కమతాల మొత్తం గరిష్ఠ పరిమితి 18 ఎకరాలు మించకూడదనే నిబంధన ఈ సవరణ బిల్లు వల్ల చట్టంలో చేర్చడం అవుతుంది. ఈ సౌలభ్యం ఒకే ఎంట వందే భూమికి వర్తించదు.

2. కొబ్బరితోటల తాటితోటల, ద్రాక్ష తోటల గరిష్ఠ పరిమితి 30 ఎకరాల నుంచి 27 ఎకరాలకు ఈ సవరణ బిల్లు తగ్గిస్తుంది.

3. ఇంతకు పూర్వం ఉన్నటువంటి, మత, ధర్మ, విద్యాసంస్థలకు పంచబడిన ధర్మకర్తృత్వ సంబంధ విషయంలోమినహాయింపులు వుండగలవని స్పష్టంగా నిర్ధారించేందుకు మినహాయింపులకు సంబంధించిన క్లాజునుకూడా సవరించాడు.

బిల్లు ప్రతిపాదించిన ఆర్థిక మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి చర్చకు సమాధానమిచ్చారు. కొబ్బరితోటలు గరిష్ఠ పరిమితి 27 ఎకరాలు అయినప్పటికీ, భూమి సారవంతమైనదైతే పరిమితి, ఇంకా తక్కువ గతుల భూములవలె తరచవారి ఎద్దతిలో తగ్గగలదని శ్రీ రెడ్డి వివరించారు.

భూకమతాల గరిష్ఠ పరిమితి శాసనం అమలు జరిపే యంత్రాంగాన్ని తక్షణం రూపొందించాలని ఈ శాసనం బిల్లుగా ఆమోదం పొందినవాడు మైనట్లుగా వుండి, ఇప్పుడు పేజ్లు అయిన వారికి వాటా ఇవ్వకూడదని శ్రీ వంకా సత్యనారాయణ కోరారు.

"అవినీతి నిర్మూలన కానిదే ధరల అదుపు అసాధ్యం"

శాసనమండలిలో పలువురు సభ్యుల సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 1—ప్రభుత్వ శాఖలలోని అన్ని రంగాలలో విశ్వరూపం దాల్చిన అవినీతిని, లంతగొండితనాన్ని రూపుమాపనిదే ధరల పెరుగుదలను అరికట్టడం సాధ్యం కాదని నేడు శాసనమండలిలో పలువురు సభ్యులు అభిప్రాయం వెలిబుచ్చారు

శాసనవిధి ఆమోదించిన "ఆంధ్రప్రదేశ్ ద్రవ్యవిధి వినియోగ బిల్లు"పై శాసనమండలిలో జరిగిన చర్చలో పాల్గొన్న పలువురు సభ్యులు అలా అభిప్రాయపడ్డారు.

శ్రీ వెంగళరావు ప్రభుత్వం అవినీతిని నిర్మూలనకు కొంతైనా కృషిచేయగలదనే ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

ఆర్థిక శాఖ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి తరపున విద్యుత్ శాఖ మంత్రి శ్రీ రాజారామ్ బిల్లును ప్రవేశపెట్టారు.

విజయవాడ ఆసుపత్రి

విజయవాడ పట్టణంలో మూడున్నర లక్షల జనాభా పరిపోయే విధంగా అనుమతిలో పడకల సంఖ్య మరొక 300 లకు పెంచాలని, లేదా మరొక పెద్ద ఆసుపత్రిని నిర్మించాలని కమ్యూనిస్టు పక్షం నాయకుడు శ్రీ వై. వి. కృష్ణారావు ప్రభుత్వాన్ని కోరారు.

రోడ్డు రవాణాసంస్థ పలెనే పరకుల రవాణాసంస్థను ప్రత్యేకంగా నెలకొల్పాలని కాంగ్రెసు సభ్యురాలు శ్రీమతి కమల కుమారి సూచించారు.

జనసంఘం నాయకుడు శ్రీ జూపూడి తర్క ప్రారంభిస్తూ, జిల్లా కలెక్టర్ల విధానాల వల్లనే ఆహారధాన్యాలు, పరకుల ధరలు పెరిగిపోయినవని ఆరోపించారు.

రాష్ట్రం మొత్తాన్ని ఒకే ఆహార మండలం చేయాలని ముఖ్యమంత్రి జారీ చేసిన ఉత్తర్వును కాతరు చేయకుండా కోస్తాజిల్లాల కలెక్టర్లు సమావేశపై ఉత్తర్వులవల్ల ధాన్యం సేకరణ, లెవీవసూలు సాధ్యం కాదని, అంక్షలు వుండాలని సూచించినట్టు అంటువల్ల ధరలు పెరిగిపోయాయని అన్నారు.

గుంటూరుజిల్లాలో ఇంకా చెక్‌పోస్టులు ఎత్తివేయలేదని ఆయన విమర్శించారు.

శ్రీ వై. వి. కృష్ణారావు మాట్లాడుతూ, శిస్తు వసూలుపై ముఖ్యమంత్రి ప్రకటన చేసిన, క్రిందిస్థాయి అధికారుల అక్రమాలు కొనసాగుతున్నపని ఆరోపించారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ వి. కృష్ణమోహనరావు మాట్లాడుతూ కాకినాడ పోర్టు భవనాలు శిథిలావస్థలో వున్నాయని అన్నారు

లాయర్లఫీజు 10 శాతంనుంచి 15 శాతానికి పెంచాలని అన్నారు.

శ్రీ హుస్నాబాద్యులు మాట్లాడుతూ, ప్రభుత్వ ఉన్నతాధికారులకు ప్రవర్తనా నియమావళిని ఏర్పాటుచేయాలని అన్నారు

శ్రీమతి కమలకుమారి మాట్లాడుతూ, ధరల పెరుగుదలవల్ల ఆందోళన వ్యక్తంచేశారు

శ్రీ పి. రామబ్రహ్మం మాట్లాడుతూ ప్రభుత్వానికి విద్యారంగంపైన ఇదమిత్థమైన అభిప్రాయం లేదని ఆరోపించారు.

శ్రీ మన్నవ గిరిధరరావు మాట్లాడుతూ, మన ఆర్థిక దుస్థితికి వాస్తవ ఆర్థిక విధానం అవలంబించక పోవడమే కారణమని అన్నారు

శ్రీ గుంటూరు భావనయ్య మాట్లాడుతూ ఉభయ గోదావరి జిల్లాలో అక్రమంగా వంద హరిజన హాస్టళ్ళను నెలకొల్పి, విద్యా శాఖ నుంచి అక్రమంగా 13 లక్షల రూపాయలు వసూలు చేసుకొన్నవారిపై సరి విచారణ జరపాలని సూచించారు

ఆయన ప్రసంగం అనంతరం సభను సాయంత్రానికి వాయిదా వేశారు.

బిల్లుకు ఆమోదం

ద్రవ్య వినియోగం బిల్లును శాసనమండలి కూడా నేటి సాయంత్రం తిరిగి సమావేశమై నవుడు ఆమోదించింది.

బరోడాలో విద్యార్థులపై బాష్పవాయు ప్రయోగం

—భావనగర్‌లో తిరిగి కర్ఫ్యూ

బరోడా, ఫిబ్రవరి 1—ఎం. ఎస్. యూనివర్సిటీ ఆవరణ నుంచి రాళ్ళు విసురుతున్న దౌర్జన్య పూరితులైన విద్యార్థులను చెదరగొట్టేందుకు పోలీసులు నేటి ఉదయం 16 బాష్పవాయు తూటాలు ప్రయోగించారు.

విద్యార్థులు యూనివర్సిటీకి ఎదురుగా వున్న ఒక పెంట్రల్, పెట్టుకు దుకాణాల అద్దాలను ధ్వంసంచేశారు.

రాళ్ళు విసిరిన ఘటనలలో పెట్రోలింగ్ పోలీసులకు స్వల్పంగా గాయాలు తగిలాయి. మూడువారాలు మూసివేసిన తర్వాత నగరంలోని విశ్వవిద్యాలయం, పాఠశాలలు నేడు పునః ప్రారంభం కావలసివుంది

భావనగర్‌లో "బంద్"

కర్ఫ్యూ అమలులో వున్న భావనగర్‌లో నేడు బంద్ జరిగింది.

అహోరాత్రాలు, ఇతర నిత్యావసర వస్తువులు సరసమైన ధరలకు అమ్మేందుకు దోహదం చేసుకున్న ఒప్పందాన్ని వర్తకులు ఉల్లంఘించినందుకు సరవనగా స్థానిక "నవ నిర్మాణ్ యువక్ సమితి" ఈ బంద్ పిలుపునిచ్చింది.

నగరంలో నేటి ఉదయం ఎనిమిది గంటలనుంచి 12 గంటలవరకు కర్ఫ్యూను జిల్లా మెజిస్ట్రేట్ విధించారు.

మధ్యాహ్నంవరకు పరిస్థితి ప్రశాంతంగా వుందని పోలీసు శాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు

ఇది ఇలావుండగా ఆమరణదీక్ష జరుపుతున్న ఇద్దరు విద్యార్థి నాయకులు పరిస్థితి క్షీణిస్తున్నందున వారిని ఆస్పత్రిలో చేర్చారు. వారితో ఆమరణదీక్షకు దిగిన ఇద్దరు విద్యార్థి నాయకులు చేరారు

అహమ్మదాబాద్‌లో పరిస్థితి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 1— రాష్ట్రంలోని మూడు ప్లానింగ్ కమిటీలకు కార్యదర్శులుగా ప్రణాళికా శాఖలో డిప్యూటి సెక్రటరీలుగా పనిచేస్తున్న ముగ్గురు అధికారులను స్వీకరిస్తారు.

కోస్తా జిల్లాల ప్లానింగ్ కమిటికి శ్రీ టి. నారాయణపురంలో ఒక టీవర్‌తోపాటు అరెస్టు చేశారు.

వలస్‌పూర్‌లో కాలిన షాపుల దహనాలను పురస్కరించుకుని గత రాత్రి నుంచిరాష్ట్ర వ్యాప్తంగా నేటి ఉదయం వరకు కర్ఫ్యూ విధించారు.

పోలీసులు, సరహద్దు భద్రతాదళం మంటలను ఆర్పివేశాయి ఈ సందర్భంగా నలుగురిని అరెస్టు చేశారు.

తెలంగాణా కమిటికి శ్రీ ఎం. వి. బాలరాజు కార్యదర్శిగా వ్యవహరిస్తారు.

రాష్ట్ర కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ కొత్త కార్యవర్గం

హైదరాబాద్, ఫిబ్రవరి 1— కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ ఉప నాయకులుగా శ్రీయుతులు పి. నరసారెడ్డి, కె. అప్పిరెడ్డి, వివర్తి వెంకటస్వామి ఎన్నికయ్యారని ముఖ్యమంత్రి, పార్టీ నాయకుడు శ్రీ వెంగళరావు నియమించారు.

శ్రీ పాగా పుల్లారెడ్డి, శ్రీ కొప్పుల వెంకటేశ్వర్లు కార్యదర్శులుగానూ, శ్రీ సి. హెచ్. సత్యనారాయణరావు కోశాధికారిగానూ నియమితులయ్యారు.

అసెంబ్లీ విప్‌లుగా శ్రీ పి. వి. రమణ, కుమారి కమలలను నియమించారు. అసెంబ్లీ చీఫ్ విప్‌గా శ్రీ ఎ. వీరప్ప, కౌన్సిల్ చీఫ్‌విప్‌గా శ్రీ టి. పాండుజన్యం ఇదివరకే నియమితులయ్యారు.

ఈ క్రింది వారిని కార్యవర్గ సభ్యులుగా నియమించారు. అసెంబ్లీనుంచి శ్రీయుతులు జన్నె ముత్యాలు, గొట్టుముక్కల వెంకన్న, అక్కినేని కాళ్ళరావు, ఎం. ఆర్. అప్పారావు, బి. జయ వద, అనంత వెంకటరెడ్డి, పి. దాస్, హెచ్. సత్యనారాయణ, శ్రీమతి కాంతాబాయి, పి రామచంద్రారెడ్డి, జె. జనార్దనరెడ్డి, వై. సత్యనారాయణ.

కౌన్సిల్ నుంచి శ్రీమతి వై. సావిత్రి దేవి, శ్రీ వి ఇరుషోత్తమరెడ్డి, శ్రీ జి. శ్రీరాములు.

అల్పసంఖ్యాక వర్గం నుంచి మరినలుగురిని తర్వాత ప్రకటిస్తారు.

రాష్ట్రంలో ఆఫీసర్లపై అవినీతి ఆరోపణలు

అసెంబ్లీలో ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు వివరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 1— 1971-72వ సంవత్సరంలో ఏడుగురు గెజిటెడ్, 32 మంది నాన్ గెజిటెడ్ ఉద్యోగులపైన అవినీతి ఆరోపణలు జరిగినట్టు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు శాసనసభలో ప్రకటించారు

శ్రీ గోవిందరాజన్‌పై కేసు విచారణ త్వరలోనే అందుబాటులోకి అన్నారు.

మూడు ప్లానింగ్ కమిటీలకు సెక్రటరీల నియామకం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 1— రాష్ట్రంలోని మూడు ప్లానింగ్ కమిటీలకు కార్యదర్శులుగా ప్రణాళికా శాఖలో డిప్యూటి సెక్రటరీలుగా పనిచేస్తున్న ముగ్గురు అధికారులను స్వీకరిస్తారు.

కోస్తా జిల్లాల ప్లానింగ్ కమిటికి శ్రీ టి. నారాయణపురంలో ఒక టీవర్‌తోపాటు అరెస్టు చేశారు.

వలస్‌పూర్‌లో కాలిన షాపుల దహనాలను పురస్కరించుకుని గత రాత్రి నుంచిరాష్ట్ర వ్యాప్తంగా నేటి ఉదయం వరకు కర్ఫ్యూ విధించారు.

పోలీసులు, సరహద్దు భద్రతాదళం మంటలను ఆర్పివేశాయి ఈ సందర్భంగా నలుగురిని అరెస్టు చేశారు.

తెలంగాణా కమిటికి శ్రీ ఎం. వి. బాలరాజు కార్యదర్శిగా వ్యవహరిస్తారు.

'రాష్ట్రంలో ఎరువుల పంపిణీని ప్రభుత్వమే నిర్వహిస్తుంది'

—అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 1— ఎరువుల పంపిణీ బాధ్యతను ప్రభుత్వం చేపట్టి, అందరికి సమానంగా పంపిణీ జరగేలా చూడాలని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు శాసనసభలో ప్రకటించారు.

ఈ విషయంలో విదేశాలనుంచి దిగుమతి చేసుకొన్న ఎరువులు, స్థానికంగా ఉత్పత్తి అయిన ఎరువులు అన్నవి దక్షిణ వుండబోదని కూడా ఆయన స్పష్టంచేశారు.

విశాఖపట్టణం రేవునుంచి రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు సమానంగా ఎరువులను తరలించాలన్న ఉద్దేశంతో రోడ్ ద్వారా

(మిగతా 2వ పేజీలో)

పాలస్తీనా హక్కులను ఇజ్రాయెల్ గుర్తిస్తేనే యుద్ధ చర్యలకు స్వస్తి

అరాఫత్‌కు సాదత్ హామీ

కయిరో, ఫిబ్రవరి 1— ఇజ్రాయెల్ మొత్తం ఆక్రమిత భూభాగాలను ఖాళీచేసి పాలస్తీనా ప్రజల హక్కులను గుర్తించడానికి అంగీకరించేవరకు ఆ దేశంతో యుద్ధ పన్నిద్దరమ ఈ సారి విడిచిపుచ్చబడని ప్రెసిడెంట్ అన్వర్ సాదత్, గెరిల్లా నాయకుడు యాసర్ అరాఫత్‌కు హామీ ఇచ్చారు.

"ఆక్రమిత పాలస్తీనా ప్రజల హక్కుల పరిరక్షణ కయిరో ప్రధాన కర్తవ్యం మీకు మాకు కూడా ఇది ముఖ్యమైనదే" అని సాదత్ చెప్పినట్టు అల్ అహ్రామ్ వ్రాసింది.

కువాయిట్ మంత్రి వివరణ

ఇజ్రాయెల్ అరబ్ ఆక్రమిత ప్రాంతాలనుంచి వైదొలగడానికి అంగీకరించనిదే అమెరికాకు పెట్రోలు సరఫరాపై ఆంక్షలు తొలగించే ప్రశ్నే లేదని కువాయిట్ విదేశాంగమంత్రి అహ్మద్ ఎల్‌జబార్ చెప్పారు.

సిరియా ప్రతిపాదన

గోలన్ హైట్స్ ప్రాంతంనుంచి సేనల ఉపసంహరణ విషయమై సిరియా చేసిన ప్రతిపాదనలో 1967 యుద్ధ విరమణ వెనుకకు ఇజ్రాయెల్ వైదొలగాలని కోరింది.

కిసింజర్ ప్రకటన

ఫిబ్రవరి 14 వ తేదీన జరిగే సమావేశంలో పెట్రోల్ ఉత్పత్తిచేసే పెక్కుదేశాలు సరవరాలపై నిషేధం తొలగింపుకు నిర్ణయం చేయగలవని అమెరికా విదేశాంగమంత్రి కిసింజర్ నిన్న వాషింగ్టన్‌లో చెప్పారు.

నిషేధం తొలగింపగలదన్న ఆశాభావాన్ని ఆయన వెల్లడించారు.

పెట్రోల్ సంక్షోభం గురించి సమితి అసెంబ్లీలో తర్క నిర్వహించాలన్న ప్రయత్నాలను కొత్త సౌదీలో జరుగుతున్నట్టు తెలుస్తున్నది.

అలీన దేశాల సమావేశం

పశ్చిమాసియా పరిస్థితి గురించి, ప్రపంచ ఆర్థిక స్థితి గురించి చర్చించడానికి అలీన దేశాల విదేశ మంత్రుల సమావేశం ఏర్పాటు చేయాలని అల్జీరియా కృషి చేస్తున్నట్టు అల్జీరి వర్గాలద్వారా తెలుస్తున్నది.

యు. పి. ఎన్నికలలో అభ్యర్థుల

425 స్థానాలకు బహుముఖ పోటీ

లక్నో, ఫిబ్రవరి 1— ఈ నెలాఖరులో జరిగే ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలలో కనీసం ఒక్క స్థానంలో కూడా ముఖాముఖి పోటీ వుండదు.

వివిధ నియోజకవర్గాలలో అభ్యర్థుల సంఖ్య మూడు నుంచి 24 వరకు కూడా వుంది. యు. పి. అసెంబ్లీలోని 425 స్థానాలలో సు బహుముఖ పోటీ వుంది.

రెండు నియోజకవర్గాలలో త్రిముఖ పోటీ వుంది. ఈ రెండు స్థానాలు పశ్చిమ ప్రాంతాలలోనివి. బిజ్నోర్ ఘర్, ధర్కల్.

ఏది స్థానాలలో అభ్యర్థుల సంఖ్య పలుగురు పట్టుకున వుంది

హర్దోయి, ఫతేపూర్‌లలో అభ్యర్థుల సంఖ్య 24 గురు వంతున వుంది. ఇంత పెద్ద సంఖ్యలో మరే నియోజకవర్గాలలో పోటీచేయడం లేదు. ఫిరోజాబాద్‌లో మాత్రం అభ్యర్థుల సంఖ్య 22.

మొత్తం అభ్యర్థుల సంఖ్య 4052 మంది.

వనస్పతి ధరల పెంపు

కిలోకు 54 నుంచి 60 పైసల వరకు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1—వనస్పతి ధరలను 54 పైసల నుంచి కిలోకు 60 పైసలవరకు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది.

ఈ ధరల పెరుగుదల నేటి నుంచి అమలులోకి వస్తుంది

1973 లో పేరుకనగ ఎంట బాగావున్నందున ఇటీవల వనస్పతి ధరలను తగ్గించారు రెండు దశలలో 40 పైసల వరకు వనస్పతి ధరలు తగ్గించడం జరిగింది.

నేడు తిరిగి వనస్పతి ధరలను పెంచడంలో లోగడ తగ్గించువలసిన కలిగిన పరిమాణం పెంచుకావడమేకాక ధరలు మరింత పెరిగింది

వనస్పతి ఉత్పత్తిలో వినియోగించే దేశీయ విదేశ నూనెల ధరలు పెరుగడం, పామింగ్ పరిశ్రమల ధరలు పెరగడం వల్లనే వనస్పతి ధరలను పెంచవలసిన అగత్యం ఎర్పడిందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

త్వరలో విశాఖ పోర్టర్ హార్బర్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1—విశాఖపట్నం పోర్టర్ హార్బర్ నిర్మాణం ప్రస్తుత ఎంపత్సరంలో పూర్తి కాగలదని ఆశిస్తున్నట్టు కేంద్ర నౌకాయాన రవాణాశాఖ మంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠి నేడు పార్లమెంట్ సంప్రతింపుల సమయం సమావేశంలో పేర్కొన్నారు.

విశాఖ పోర్టులో హార్బర్‌లో తొలిదశలో 100 000 డి. డబ్ల్యు. టి. కంటైనర్ నౌకలకు కాకినాడ ఎగుమతి దిగుమతులు కల్పించడం జరగగలదని, తరువాత 200 000 డి. డబ్ల్యు. టి. కంటైనర్ నౌకలకు ఎగుమతి దిగుమతులు కల్పిస్త

1974 ఫిబ్రవరి 2 శనివారం	1974 ఫిబ్రవరి 3 ఆదివారం
శ్రీప్రమాదీచ నామ సంవత్సర మాఘ శు॥ దశమి సా॥ 4-48 రోహిణి: రా॥ 11.00 వర్జ్యం: సా॥ 3.25 లకు తె॥ 4-16 లకు	శ్రీప్రమాదీచ నామ సంవత్సర మాఘ శుద్ధ ఏకాదశి: మా॥ 2-42 మృగశిర: రా॥ 9-35 వర్జ్యం: తె॥ 5-25 లకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

శోచనీయం

ఒకప్పుడు కలకత్తా అంబోళనలకు, అల్లరులకు పెట్టిందిపేరు. ఇప్పుడు దాని స్థానాన్ని బొంబాయి ఆక్రమించినట్లుగా కనిపిస్తున్నది.

సుమారు నెల రోజులుగా బొంబాయి నగరం ఎటో విధమైన దౌర్జన్య సంఘటనలకు లోనౌతున్నది. ఒకప్రక్కన గుజరాత్ మరొక విధమైన ఆందోళనలతో అట్టుడికిపోతుండగా, బొంబాయిలోని అల్లరి అంతగా దేశంద్యష్టిని ఆకర్షించినట్టు లేదుగాని, తీవ్రతలో అవి తీసిపోనివే.

బొంబాయిలో అశాంతికి రెండు విభిన్న వర్గాలు కారణమౌతున్నాయి. ఒకటి దళిత పంథర్స్‌వర్గం. ఇది షెడ్యూల్డు కులాలకు చెందిన ఉద్యమమట. ఈ వర్గం ఏమి కోరుతున్నదో తెలియడంలేదుగాని, దానికి చెందిన వారి దాడులతో బొంబాయిలో దౌర్జన్య వాతావరణం ఏర్పడింది. అయితే, దీనిపై ప్రభుత్వం కఠిన చర్యలు గైకొంటున్నది.

మరొక వర్గం శివసేనగా పేరు పొందినట్టిది. ఇది మహారాష్ట్రి మహారాష్ట్రులకే అనే నినాదంతో, బొంబాయిలోని మహారాష్ట్రేతరులపై, ముఖ్యంగా దాక్షిణాత్యులపై కత్తి కట్టింది. ఈ శివసేన బొంబాయిలో దాదాపుగా రెండవ ప్రభుత్వంవలె వ్యవహరిస్తున్నదని వామపక్షాలు ఆరోపిస్తున్నాయి. అంతేకాక, మహారాష్ట్రి ప్రభుత్వం దానిపట్ల సానుభూతితో వ్యవహరిస్తున్నట్టుగా కూడా అవి ఆరోపిస్తున్నాయి. ఈ ఆరోపణ ఇప్పటిదికాదు. శివసేన తలఎత్తినప్పటి నుంచి వున్నది. ఇటీవల శివసేన నిర్వహించిన బంద్ జయప్రదం కావడానికి ప్రభుత్వం దానితో సహకరించడమే కారణమని, మధ్య బొంబాయి ఉప ఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థి పరాజయానికి కారణం శివసేనతో కాంగ్రెసుపార్టీ దాటుగా కుదుర్చుకున్న కలిపొత్తు అని కూడా ఆరోపణలు విన్పించాయి.

ఈ ఆరోపణలు పూర్తిగా నిజంకావచ్చు. కాకపోవచ్చు. కాని, వాటిలో ఏ కొద్దిపాటి నిజంవున్నా, అది తీవ్రంగా గర్హించవలసిన విషయం కాగలదు. శివసేనతో తమకు ఎన్నికల పొత్తు కలదన్న మాట అసత్యమని బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ఉపఎన్నిక ఫలితం వెలువడిన పది రోజుల తర్వాత మాత్రమే ఒక ప్రకటన చేయడం విడ్డూరంగానే కనిపిస్తుంది. శివసేనతో నిజంగా దానికి ఒప్పందం లేకపోయినా, వున్నదని అనుమానం కలిగేరీతిగా ప్రవర్తించడం కూడా తప్పే కాగలదు.

ఏమైనా, బొంబాయిలోవలె వివిధ భాషా ప్రజలు నివసిస్తున్న "కాస్మాపాలిటన్" మహానగరంలో శాంతిభద్రతలను శివసేనవంటి విచ్ఛిన్నకర రాజకీయోద్యమం దయాదాక్షిణ్యాలకు వదలిపెట్టి వూరుకోవడం నిజంగా గర్హించదగింది. ఈసారి కెన్నడో దాన్ని అణచివేసి వుండవలసింది. కేంద్ర ప్రభుత్వం కూడా ఈ విషయంలో ఎందుకు మౌనం వహిస్తున్నదో తెలియదు.

స్కైలాబ్-3 సిబ్బంది ఆరోగ్యం

హ్యూస్టన్, ఫిబ్రవరి 1— స్కైలాబ్-3 రోదసీ యాత్రికులకు 84 రోజుల రోదసీ యాత్ర చివరి వరకు పాండాలని అనుమతి నిచ్చారు.

రోదసీ యాత్ర ప్రారంభించినప్పటికంటె ఇప్పుడు ఇంకా ఆరోగ్యంగావున్నామని యాత్రికులు చెప్పారు. ఫిబ్రవరి ఎనిమిదవ తేదీ భూమికి తిరిగి వచ్చినపుడు వీరి వైద్య నమూనాలు మిక్కిలి స్వల్పంగా వుంటాయని భావిస్తున్నారు.

భార రహిత స్థితిలో వున్నందువల్ల తమ శరీరాలలో పెద్ద మార్పులు వచ్చినట్లు వైద్య పరీక్షలలో కనిపించలేదని వీరు ఒక పత్రికా గోష్ఠిలో వివరించారు.

శ్రీ మూర్తికి నేషనల్ ఫెలోషిప్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1— రెండు సంవత్సరాలపాటు ఫెలోషిప్ అవార్డులను ఇచ్చే నిమిత్తం విశ్వ విద్యాలయాల అర్థిక సహాయ సంఘం ముగ్గురు అధ్యాపకులను ఎన్నిక చేసింది.

వారిలో ఆంధ్ర యూనివర్సిటీకి చెందిన డాక్టరు సి. ఆర్. కె మూర్తి ఒకరు— మిగిలినవారు డాక్టరు శిశిర్ కుమార్ ఘోష్, ప్రొఫెసరు ఎం. టి. మార్కొండ్.

అత్యంత ప్రతిభగల అధ్యాపకులు రెండు సంవత్సరాల పాటు తమ సాధారణ విధులు మాని, పరిశోధనా కృషిని చేసేందుకు సహాయపడే ఎత్తరంక్రింద పై ముగ్గురికి ఫెలోషిప్‌లు లభించాయి.

ఆంధ్రలో హిందీ టీచర్ల జీతాలు

రెండేళ్ళనుంచి ఇవ్వడంలేదని కౌన్సిల్‌లో మంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 31— ఆంధ్ర ప్రాంతంలోని ఎయిడెడ్ అప్పర్ ప్రైమరీ స్కూళ్ళలోని హిందీ పండితులకు గత 22 మాసాలుగా వేతనాలు చెల్లించలేదని విద్యాశాఖ మంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు నేడు శాసనమండలిలో తెలియచేశారు.

1972-73 సంవత్సర కాలంలో ఎస్. జి ఓ.ల పమ్మెవల్ల, కొన్ని సాంకేతిక క్లిష్టతలవల్ల వేతనాలకింద కేంద్రం విడుదలచేసిన 25.60 లక్షల రూపాయలను ఉపయోగించుకోవలేదు. అయితే, కేంద్రాన్నికోరి డబ్బు తెప్పించుకొని జీతాలు త్వరలో చెల్లించడం జరుగుతుందని ఆయన హామీ యిచ్చారు.

శ్రీ యం తులు కె కోటేశ్వరరావు, సి. భుజంగరావు వరలో తెచ్చిన వాయిదా తీర్మానానికి మంత్రి పై విధంగా సమాధానం చెబుతూ, 1973-74వ సంవత్సరానికి హిందీ పండితుల వేతనాల క్రింద కోటి 24 లక్షల రూపాయల మొత్తం అవసరం కాగా, బడ్జెట్‌లో 83.62 000 రూపాయల మొత్తం మాత్రమే కేటాయించడం జరిగింది.

మిగతా 40.71.000 రూపాయలకై సత్వర చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని విద్యా మంత్రి తెలియచేశారు.

ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర, ఉస్మానియా విశ్వవిద్యాలయాలు నిర్వహించిన మెట్రిక్యులేషన్ పరీక్షలలో పబ్లికు వారీగా ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఇంటర్ మీడియట్ కోర్సులో చేరడానికి అర్హులైనట్టు బోర్డు నిర్ణయించింది.

ఆంధ్ర విశ్వవిద్యాలయం పాత నిబంధనలనుసరించి 1974 జనవరి వరకు కంపార్టుమెంటల్ అభ్యర్థులను ఇంటర్ మీడియెట్‌లో చేర్చుకున్నది.

ఈ పద్ధతిని కొనసాగించే విషయం గురించి ఆ విశ్వవిద్యాలయం పరిశీలిస్తున్నదని మంత్రి తెలిపారు.

కొయ్యలగూడెం వంచాయతీ సమితిలో ఉపాధ్యాయులకు సందుగ అధ్యాన్నపుజీతాలు చెల్లించవలసిన డబ్బు పంపకంలో జరిగిన అవకతవకలపై ద్యావ్పు జరుపుటకు ఒకటిన్నర మాసాల క్రితం పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ ఎల్ ఎఫ్ అకౌంట్స్ ఎగ్జామినర్‌ను నియమించినట్లు విద్యామంత్రి శ్రీపం. వి. కృష్ణారావు తెలియజేశారు.

1967-68లో పండుగ అడ్వాన్సుగా కేటాయించిన డబ్బు చెల్లించలేదని జిల్లావరివత్తు అకౌంట్సు ఆఫీసర్ వారికీలన వల్ల చెల్లడి అయినదని ఆయన చెప్పారు.

శ్రీ ఎస్. రామకృష్ణయ్య సావధాన తీర్మానం ప్రతిపాదిస్తూ, ఎంపాయతీ సమితి విద్యా వంతరం ఎక్స్‌టెన్షన్ ఆఫీసరు వేల రూపాయల మొత్తాన్ని దుర్వినియోగం చేసినట్టు ఆరోపించారు.

వైద్య కళాశాలల వ్యవహారం

అడ్మిషన్లలో అక్రమాలకు బాధ్యులైనవారిపై చర్యలు

హైదరాబాద్, ఫిబ్రవరి 1— రాష్ట్రంలోని వైద్య కళాశాలలో అడ్మిషనుకు సంబంధించి అవినీతి, అక్రమ చర్యలకు పాల్పడినవారిపై కఠినచర్యలు తీసుకోగలమని ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు నేడు అసెంబ్లీలో హామీ ఇచ్చారు.

ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన తీర్మానం చేసుకుంటూ, సభ్యులు 10,15 రోజులు ఓర్పువహిస్తే చాలని, అప్పటికి దర్యాప్తు పూర్తవుతుందని చెప్పారు.

తొలుత ఒక స్వల్ప వ్యవధి ప్రశ్నకు ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ రామచల్లు జవాబిస్తూ, గుంటూరు, విశాఖపట్నాలలోని వైద్య కళాశాలలో పోస్టర్ పద్ధతుల ద్వారా ప్రవేశం పొందిన 20 మంది అడ్మిషన్లను రద్దు చేసినట్టు తెలిపారు.

రెండు కాలేజీల ప్రిన్సిపాల్స్, వైద్య ఆరోగ్యశాఖ డిప్యూటీ డైరెక్టర్లను సస్పెండు చేశామని, ఇద్దరు సీనియర్ అధికారులను సెలవుపై పంపించి వేశామని శ్రీ రామచల్లు చెప్పారు

దర్యాప్తు సక్రమంగా జరిపే నిమిత్తం ఈ చర్య తీసుకున్నట్టు కూడా ఆయన వివరించారు

దర్యాప్తు జరుగుతున్న దృష్ట్యా, ఈ సమస్యపై సభ్యులు మరిన్ని వివరాలు ప్రస్తుతం కోరవలదని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వం పతితులను లొంగిపోతుందని ఒక సభ్యుడు భయం వ్యక్తంచేయగా, ఈ ప్రభుత్వం ఎవ తత్త్వానికి లొంగదని మంత్రి స్పష్టంచేశారు

శ్రీ గాలేటి వెంకటేశ్వర్లు

శాసనమండలి సభ్యునిగా ప్రమాణ స్వీకారం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్ ఫిబ్రవరి 1— శాసనసభ సిటింగ్ సదస్యుడు శ్రీ గాలేటి వెంకటేశ్వర్లు నేడు ప్రమాణస్వీకారం చేశారు.

శాసనమండలి నేటి ఉదయం 10-30 గంటలకు సమావేశం కాగానే, సభ్యుడైన శ్రీ లోక రామస్వామి సమక్షంలో దేవుని పేరుతో ఆయన ప్రమాణస్వీకారం చేశారు.

కొత్తజిల్లాల ఏర్పాటు బిల్లుకు అసెంబ్లీ ఆమోదం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 1— కొత్త జిల్లాల ఏర్పాటుకు ప్రభుత్వానికి అధికారమిచ్చే బిల్లుపై నిన్న అసెంబ్లీలో జరిగిన చర్చకు సమాధానమిస్తూ ఆర్థిక మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి ప్రభుత్వం ఈ బిల్లును ఏ పరిస్థితులలో రూపొందించినదీ వివరించారు

శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలోని కొన్ని ప్రాంతాలలో కొత్తగా విజయనగరం జిల్లాను ఏర్పాటుచేయాలన్న ఆ జిల్లాల సభ్యుల వాదన పరిష్కారమైనదేనని శ్రీ రామచంద్రారెడ్డి చెప్పారు.

ప్రస్తుతంవున్న జిల్లాలలో దేన్నీ రద్దుచేసే సమస్య లేదని శ్రీ రామచంద్రారెడ్డి చెప్పారు

కొత్త జిల్లాలు, తాలూకాలు, ఫిర్కాలు ఏర్పాటు చేయాలని, ఒక తాలూకా లేదా ఫిర్కాలు నుంచి కొన్ని గ్రామాలు మార్చాలని పెద్ద సంఖ్యలో ప్రతినిధి వర్గాలు ప్రభుత్వాన్ని కోరినట్టు ఆయన చెప్పారు

కొత్తగా ఒక గ్రామాన్నిగాని జిల్లాను గాని ఏర్పాటుచేయడం వ్యయంతోకూడిన పనిఅని, అందువల్ల ప్రభుత్వం ప్రస్తుతం కొత్తవాటిని ఏర్పాటుచేసే స్థితిలో లేదని మంత్రి తెలియజేశారు.

చర్చ సందర్భంలో కాంగ్రెసు సభ్యుడు శ్రీ కోన ప్రభాకరరావు మాట్లాడుతూ ప్రకాశంజిల్లాను రద్దుచేయాలని కోరుతూ ప్రకాశంజిల్లా ప్రజలకు గౌరవం కలదు కాబట్టి ప్రభుత్వం ప్రకాశం పేర జిల్లాను ఏర్పాటు చేసిందని, ఆ పేరు నెల్లూరు లేక గుంటూరు జిల్లాలకు పెట్టవద్దనని ఆయన అన్నారు.

కర్నూలు, నెల్లూరు, గుంటూరు జిల్లాలనుంచి కొన్ని ప్రాంతాలను ఆ ప్రాంతాల ప్రజల అభిప్రాయానికి వ్యతిరేకంగా ప్రకాశం జిల్లా ఏర్పాటు చేశారని ఆయన అన్నారు.

పరిపాలనా సౌలభ్యం కోసం ప్రజలు తమ జిల్లా ప్రధాన కార్యాలయాలకు ఎక్కువ దూరం ప్రయాణం చేయకుండా చూడడానికి ఎక్కువ జిల్లాలను ఏర్పాటు చేయాలని శ్రీ చీకటి వరకరామనాయుడు కోరారు

విజయనగరం జిల్లాను ఏర్పాటుచేయాలని శ్రీయుతులు కె వి. ఎస్. పద్మనాభరాజు, కె అప్పన్నదొర, జి సూర్యనారాయణ, సాంబశివరాజు, కె నరసయ్య, డాక్టర్ బొడ్డు లీలావతి ప్రభృతులు కోరారు

పోలవరం తాలూకా మిగిలిన భాగాలను జనాభాలను బాలా పెద్దవిగా, అందువల్ల దాన్ని విభజించాలని కోరారు.

ప్రజల సంక్షేమం దృష్ట్యా గాకుండా, రాజకీయకారణాల దృష్ట్యా ఒంగోలుజిల్లాను ఏర్పాటుచేశారని శ్రీ పి. కె. రావు విమర్శించారు.

హైదరాబాద్, నికిందరాబాద్ జంట నగరాలను ప్రత్యేక జిల్లాగాను, హైదరాబాద్ గ్రామీణ ప్రాంతాన్ని వేరే జిల్లాగా ఏర్పాటు చేయాలని శ్రీ వి. కిషన్‌రావు కోరారు

ఎరువుల పంపిణీ సమస్య

(1 వ పేజీ తరువాయి)

రవాణాచేయడానికి, కేంద్ర ప్రభుత్వం నుంచి గత రాత్రి ఇలిడోస్ ద్వారా లక్షమంది పొందడం జరిగిందని ఆయన వెల్లడించారు.

మనకు రావలసిన ఎరువులను కేంద్రం నుంచి పొందడానికి తీవ్రమైన ప్రయత్నాలు జరుగుతున్నాయని ఈ ముఖ్యమంత్రి శ్రీ వి. వి. సుబ్బారెడ్డి, ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావులు చెప్పారు.

కిటాయితీ లోపించిన జాతిని ఎవరు అడుకోలేదు" అని ఇజ్రాయెల్ ప్రధాని చెప్పిన విషయం ప్రస్తావించి, మన దేశంలో కూడా కిటాయితీ కొరవడడంవల్ల ఇప్పుడు ఇబ్బందులు ఎదురవలసి వస్తున్నదని శ్రీ వి. వి. సుబ్బారెడ్డి పేర్కొన్నారు.

ఎరువులకొరత తీవ్రంగా వున్నదని, సంపేటలో అవినీతి, అక్రమ పక్షపాతం పేరుపోయిందని సభ్యులు చేసిన విమర్శ సహేతుకమైనదని ఆయన చెప్పారు.

అసెంబ్లీ నేడు ఎరువుల కొరతతోపాటు అధిక ధరల గురించి కూడా చర్చించింది. పెరిగిపోతున్న ధరలవల్ల పలువురు సభ్యులు ఆందోళన వెలిబుచ్చారు

ఈ అంశంపై చర్చకు స్థానిక ఎరువుల పాలనశాఖ మంత్రి శ్రీ పులా సుబ్బారాయుడు సమాధానమిచ్చారు

ధరల పెరుగుదల ప్రపంచ వ్యాపంగా వున్న విషయమని, మన దేశంలో కూడా అన్ని రాష్ట్రాలలో అనేక కారణాలవల్ల నానాటికి ధరలు పెరుగుతున్నవని శ్రీ సుబ్బారాయుడు అన్నారు.

వివిధ సరకులు నల్లబజారులో అమ్మకం జరుగుతున్న విషయం యథార్థమని మంత్రి అంగీకరించారు.

అక్రమ రవాణా

అక్రమ రవాణా, అక్రమ నిల్వలను నిరోధించడం ద్వారా ధరలను అదుపుచేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని చెబుతూ, ఇతర రాష్ట్రాలలో పోల్చితే అనేక వస్తువుల ధరలు మన రాష్ట్రంలో తక్కువగానే వున్నాయని శ్రీ సుబ్బారాయుడు చెప్పారు.

తర్వాత సుమారు 30 మంది సభ్యులు పాల్గొన్నారు.

ఎరువుల పంపిణీపై ప్రభుత్వం అజమాయిషీ పుంటాలని, ఎంపిలో దాన్ని కేంద్ర పంపిణీకి ఒక ప్రత్యేక యంత్రాంగం వుండాలని సభ్యులు సూచించారు

కమ్యూనిస్టు నాయకుడు శ్రీ వేదుల వర్లి కృష్ణ, కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఎం. నారాయణరెడ్డి, శ్రీ కోన ప్రభాకరరావు మరికొందరు రాష్ట్రంలో ఎరువుల కొరతవల్ల ఏర్పడిన తీవ్ర పరిస్థితిపై చర్చ జరగాలని ప్రతిపాదించారు

ఈ చర్చ అనంతరం ఉపముఖ్యమంత్రి సమాధానం చెబుతూ, 15 రోజులలో ఎరువుల ఎంపిలో గురించి ప్రభుత్వం ఒక విస్తృతమైన విధానాన్ని రూపొందించి, వచ్చే సంవత్సరం అందరికీ సక్రమంగా ఎరువులు లభించేలా చూడగలదని పేర్కొన్నారు. ఆ దిశలో ఎరువుల సభ్యులు ముఖ్యమంత్రిని విపరణలు కోరగా ముఖ్యమంత్రి తోడ్పాటు లభించగలదని పై విషయం వివరించారు.

ఈ మధ్య చేకూర్చారిలోని కొచ్చిన్‌లో జరిగిన లక్షద్వీపాల ప్రాంతాల సమావేశంలో కూడా విదుదునిబంధనలో ఎరువుల సంపేటి సమస్యను ఎదుర్కొనడం గురించి ఎరువుల సంపేటి ప్రభుత్వం స్వీకరించాలనే విషయాన్ని రావడం జరిగిందని ముఖ్యమంత్రి వివరించారు.

కేరళ గవర్నరు పెరాన్

త్రివేంద్రం, ఫిబ్రవరి 1— అసెంబ్లీలో నిన్న ప్రసంగించడానికి గవర్నరు అసెంబ్లీ భవనంలో ప్రవేశించగానే మార్క్సిస్టుపార్టీ సోషలిస్టు పార్టీ, కేరళ సోషలిస్టు పార్టీ, కరక తొడిలాలి పార్టీ సభ్యులు గవర్నరు శ్రీ ఎస్. ఎస్. వాంచూను ఘెరావ్ చేశారు

"కాంగ్రెసు, శివసేన గూండాయిజం అంతం కావాలి", "ఎజలకు బియ్యం ఇవ్వలేని గవర్నరు ప్రసంగం మాకు వద్దు", "పోలీసు గూండాయిజం సాగదులి" అంటూ ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేశారు.

కేరళ కాంగ్రెసు, పాత కాంగ్రెసు సభ్యులు ఘెరావ్‌లో పాల్గొనలేదు. అయితే, సభను విడిచి వెళ్ళిపోయారు. ఛిద్రతా నిబ్బంధి ఘెరావ్ చేస్తున్న సభ్యులను తొలగించిన తరువాత గవర్నరు స్వీకర్ పీఠిక వద్దకు వెళ్ళి ప్రసంగం కొనసాగించారు ప్రతిపక్ష సభ్యులు పీఠికముందు కూర్చొని నినాదాలు చేశారు.

శ్రీ రాజారాం కార్యక్రమం

హైదరాబాద్, ఫిబ్రవరి 1— రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి శ్రీ జి. రాజారాం ఫిబ్రవరి 3 న సర్కిల్ పేజీలో ఆ తరువాత నల్గొండ వెళ్ళి అక్కడ అసోసియేషన్ సమావేశాన్ని ప్రారంభిస్తారు. అర్థశతాబ్ద వార్షికోత్సవాలను హాజరయి, సమాజ్ నూతన భవనాలను ప్రారంభిస్తారు. ఆ రోజు రాత్రి హైదరాబాద్ తిరిగివస్తారు.

అధికార భాషగా తెలుగు దశలవారిగా అమలు

ముఖ్యమంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 1— రాష్ట్రంలో అధికార భాషగా తెలుగును దశలవారీగా ప్రవేశపెడతారు.

శాసనసభలో నేడు శ్రీ పి. కృష్ణారెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఈ విషయం చెప్పారు.

అవినీతి నిరోధక శాఖ పేర్కొన్న పదుగురు గెజిటెడ్ అధికారులు 25 మందినాన్ గెజిటెడ్ అధికారులు పనిచేస్తున్నట్టు శ్రీ జె. నాగిరెడ్డికి ముఖ్యమంత్రి తెలియచేశారు.

మహిళా యూనివర్సిటి

స్థాపన ప్రతిపాదన లేదు

దేశీయ విద్యార్థులు చదివే వైద్య చదువులకు సంబంధించి 1972 లో చేసిన నిర్ణయాలు కార్యక్రమం నివేదిక ప్రభుత్వానికి ఇంతవరకు అందలేదని శ్రీ పదులపల్లి కిష్టయ్య విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు తెలియజేశారు.

ఈ సదస్సులో, ఆంధ్ర విశ్వవిద్యాలయం, భారత రాజ్యాంగంలో విధించబడిన లక్షణాలతో పాటుగా ఒక సాంకేతిక విశ్వవిద్యాలయం స్థాపించి విద్యార్థులను అందించడానికి అనువుగా పాఠ్య ప్రణాళికను పునర్వ్యవస్థీకరించాలని వివరించాడని పున్నది

రాష్ట్రంలో మహిళా విశ్వవిద్యాలయం నెలకొల్పే ప్రతిపాదన లేదని శ్రీ విజయ శేఖరశర్మ మంత్రి వివరించారు.

అంతర్వేది తిరుణాలకు రైల్వే ప్రత్యేక ఏర్పాట్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 1— నరసాపూర్ అంతర్వేది తిరుణాల జనవరి 31 నుంచి ఫిబ్రవరి ఏడు వరకు జరుగుతుంది.

ఈ కాలంలో విజయవాడ-నరసాపూర్, నిడదవోలు-నరసాపూర్ సెక్షన్‌లలో అన్ని రైళ్ళను ఎక్కేవి లోగిలో నడపాలని దక్షిణ మధ్య రైల్వే నిర్ణయించింది.

విజయవాడలో పెరిగిపోతున్న గూండాయిజం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 1— విజయవాడ పట్టణంలో గూండాయిజం చెప్పు పెరిగిపోయిందని, ఆస్తులకు ధన, మాన, ప్రాణాలకు రక్షణలేకుండా పోతున్నదని నేడు శాసనమండలిలో ఇందు సభ్యులు రీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

విజయవాడలో "అండర్ వరల్డ్" పుంది జూవాలు, హత్యలు, దొంగతనాలు, స్త్రీలను ఎత్తుకుపోవడాలు ఇక్కడ జరుగుతున్నాయని కమ్యూనిస్టుసభ్యుడు నాయుడు పై. వి. కృష్ణారావు అన్నారు.

దివ్య వినోదాగం బిల్లుపై చర్చలో శ్రీ పై. వి. కృష్ణారావు పార్టీలూ విద్యాలయాలలో నంపు వ్యవరేక శక్తులు పెరిగి పోతున్నాయని, గ్రామాల నుంచి వచ్చే అమాయక ప్రజలను మోసంచేసే జూద గృహాలు పెరిగాయి అని తెలిపారు.

కాంగ్రెస్ సభ్యురాలు శ్రీమతి కమల కుమారి ప్రసంగిస్తూ, అన్ని రాజకీయ పక్షాల నాయకులు మద్దతులోనే గుండాలు వున్నారని అన్నారు

"రెండవ అట సినిమాచూసి రావడానికి ఆడవాళ్ళు భయపడుతున్నారు. స్త్రీలను ఎత్తుకుపోయిన సంఘటనలు వున్నాయి" అని ఆమె అన్నారు

అన్ని రాజకీయ పార్టీల నాయకులు పోలీసు అధికారులు సమావేశమై ఈ గూండాయిజాన్ని విద్యుత్కరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు

నాల్గవ రేడియో ప్రభుత్వ సెలవు రోజుగా ప్రకటన

హైదరాబాద్, జనవరి 31— మొహరం పండుగ సందర్భంగా ఫిబ్రవరి 1వ తేదీ సెలవు దినంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

రాష్ట్ర మంత్రివర్గం విస్తరణ మార్చినాటికి వాయిదా

హైదరాబాద్, జనవరి 31— ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ విస్తరణ మార్చివరకు వాయిదా పడినట్టు నేటి రాత్రి ఇక్కడి విశ్వసనీయంగా తెలియవచ్చింది

మార్చిలో శాసనసభనుంచి రాజ్యసభకు జరిగే ద్వైవార్షిక ఎన్నికలు ఫారి అయ్యే వరకు మంత్రివర్గం విస్తరణ వాయిదా వేయాలని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు అభిప్రాయపడుతున్నట్టు తెలియవచ్చింది

ఈలోగా కాంగ్రెసు పార్టీలో సభ్యత్వం కోరుతూ 40 మంది ప్రతిపక్ష లెజిస్లేటర్లు పెట్టుకొన్న దరఖాస్తులపై కాంగ్రెసు అధిష్ఠానవర్గంతో సంప్రతింపులు జరిపిన అనంతరం నిర్ణయం గైకొంటారు

రాష్ట్ర మంత్రివర్గంలో ప్రస్తుతం 18 మంది సభ్యులు వున్నారు వీరిలో 15 మంది కేబినెట్ హోదా, సహాయ స్టేట్ హోదా వుంది

ముఖ్యమంత్రి స్వహితవర్గాల సమాచారం ప్రకారం మంత్రివర్గంలో 30 మంది సభ్యులు వుండగలరని కూడా తెలుస్తున్నది

రాజస్థాన్‌లో కూడా ధరల పెరుగుదల నిరసన ఉద్యమం

దుంగార్‌పూర్‌లో విద్యార్థులపై బాష్పవాయు ప్రయోగం

జైపూర్, జనవరి 31— రాజస్థాన్‌లో కూడా ధరల పెరుగుదలకు నిరసన ఉద్యమం ప్రారంభమైంది

దక్షిణ రాజస్థాన్ దుంగార్ పూర్‌లో విద్యార్థులు ఎదుర్కొనడం జరిపి తాలూకా ఆఫీసు, రాష్ట్ర విద్యుత్ బోర్డు ఆఫీసుపై రాళ్ళు విసిరి సందర్భంగా పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు లాఠీఛార్జి చేశారు

ఈ సంఘటనలో కొందరు పోలీసులకు, విద్యార్థులకు గాయాలు తగిలాయి

డాక్టర్ల సమ్మె 15 వ తేదీ వరకు వాయిదా

న్యూఢిల్లీ, జనవరి 31— డెత్స్ట్రైక్‌గా నేటి అర్థరాత్రి నుంచి ప్రారంభించవలసిన సంవత్సర సమ్మెను ఫిబ్రవరి 15 వ తేదీకి వాయిదావేయాలని దిల్లీలో డాక్టర్ల అఖిల భారత సమాఖ్య నేటి రాత్రి నిర్ణయించింది

ప్రభుత్వం హెచ్చరిక

ఫిబ్రవరి రెండవ తేదీ ఉదయం ఎనిగంటలలోపు పనిలో చేరకపోతే సర్వీసు నిబంధనలకు అనుగుణంగా తర్వాత గైకొనగలమని కేంద్ర ప్రభుత్వం నేటి రాత్రి హెచ్చరించింది

మంత్రివర్గం చర్చ

రాజధానిలో దేశంలో కొన్నిప్రాంతాలలో జూనియర్ డాక్టర్ల సమ్మెవల్ల తత్ఫలితమైన పరిస్థితి గురించి, ఈ విషయంలో గైకొనవలసిన చర్యల గురించి కేంద్ర మంత్రివర్గం నేడు చర్చించింది.

కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ తాజా పరిణామాల గురించి మంత్రివర్గానికి వివరించారు

కడప జిల్లాలో ఆరు నాటుబాంబుల పట్టివేత

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 1— కడపజిల్లా నరసరావుపల్లి గ్రామంలో బంగారు బంధ్రయ్య అనే వ్యక్తి పొలంలో మొన్న అటు నాటుబాంబులను పోలీసులు పట్టివేశారు

కడప ఎస్.పి పోలీసులతో ఈ గ్రామంపై దాడిచేసి, ఆ బాంబులు పట్టివేసినట్టు, నిందితుని అరెస్టు చేసినట్టు పోలీస్ కేంద్ర కార్యాలయానికి అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

1971 లో కూడా ఇతనికి ఒక దాంబులతో సంబంధం వున్నట్టు చెప్పబడుతున్నది. పోలీసు దర్యాప్తు కొనసాగుతున్నది.

ఫిబ్రవరి ఏడు వరకు జరుగుతుంది.

ఈ కాలంలో విజయవాడ-నరసాపూర్, నిడదవోలు-నరసాపూర్ సెక్షన్‌లలో అన్ని రైళ్ళను ఎక్కేవి లోగిలో నడపాలని దక్షిణ మధ్య రైల్వే నిర్ణయించింది.

గుజరాత్ నాయకత్వాన్ని మార్చే యోచనలేదట

న్యూఢిల్లీ, జనవరి 31— ఏది ఏమైనా గుజరాత్ పరిస్థితులలో మార్పు ప్రస్తుతానికి లేదు ఎదిగితే ప్రజాతంత్రం వున్నప్పుడే ఇతర రాజకీయ శక్తులు గైకొనడం జరుగుతుంది

కేంద్ర మంత్రివర్గం పునర్వ్యవస్థీకరణ సందర్భంలో రాష్ట్రపరిస్థితి మంత్రి శ్రీ పంత్ సమీక్షించిన అనంతరం ఈ అభిప్రాయం వ్యక్తమైంది.

రాష్ట్ర పరిస్థితి పంత అవసరంలేదని శ్రీ పంత్ బహిరంగంగా ప్రకటించారు మంత్రివర్గానికి సమర్పించిన నివేదికలోను, అంతకుముందు ప్రధాన మంత్రి, హోం మంత్రితోను జరిపిన సమావేశంలో పార్టీలో, ప్రజలలో ఆవేశాలు తగ్గిపోవడానికి కొంచెం ఇవ్వాలని స్పష్టీకరించినట్లు తెలుస్తున్నది.

గుజరాత్ అల్లర్లు: ప్రతిపక్ష పార్టీలపై శ్రీ పంత్ ఆరోపణ

న్యూఢిల్లీ, జనవరి 31— కడిచిన కొంతకాలంగా గుజరాత్‌లో హింసాకాండసృష్టించినట్టు కేంద్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ కె సి పంత్ నేడు ప్రతిపక్షాలపై ఆరోపించారు.

అయన రెడియో ఇంటర్వ్యూలో అలా అన్నారు

గుజరాత్‌లో ఉద్యమాన్ని యువజనులు, విద్యార్థులు నడిపిస్తున్నారు. ఉద్రేకం కావడానికి, హింసాకాండ వ్యాపించేందుకు ప్రతిపక్షాలే కారణమని ఆరోపించారు

రాష్ట్ర పరిస్థితిపై పరిశీలన జరిపిన అనంతరం అయన పిన్న వరిగి వచ్చారు

